మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

## సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 10 నుంచి 25 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ అనురాధ సోమవారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిబంధనలను ఉల్లంఘించి డిజె వినియోగిస్తే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు.

## మంద కృష్ణమాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**హత్నూర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన నల్లోల్ల ప్రవీణ్ బృందం సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిశారు. జిల్లాల చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా వారు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వి. ఏస్. రాజు మాదిగ, రామరాపు శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చంద్ర మాదిగ పాల్గొన్నారు.



మందకృష్ణను కలిసిన నాయకులు



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

### ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి

## అధిక ప్రాధాన్యత నివ్వాలి : కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 168 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణిలో సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు దరఖాస్తులు అందజేస్తారని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారి గోవింద్‌రావుపై చర్యలు తీసుకోండి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఎస్‌ఎఫ్ఐ నాయకులు



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ సోమవారం ఎస్‌ఎఫ్ఐ నాయకులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, టి.రాజేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వికాస్ ఒకేషనల్ కళాశాలలకు పర్మిషన్ లేకున్నా నడుస్తున్నాయని, అనుమతి లేకుండా కొనసాగుతన్న వికాస్ ఒకేషనల్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అధికారి గోవిందరావుకు వివరించామని, అయినా అధికారి తనకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కళాశాలకు అనుమతి రాకముందే విద్యార్థులను చేర్చుకుని మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నారని, రెండవ సంవత్సరం పూర్తయితే అనుమతి లేని కళాశాల నుంచి విద్యార్థులు ధృవపత్రాలు ఎలా అందుకుంటారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు అధికారి గోవిందరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు గొల్ల శంకర్, జిల్లా నాయకులు అఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావిణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ట్రిబుల్ ఆర్ నష్టపరిహారం పెంచాలి...**

**హత్నూర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రీజినల్ రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న వ్యవసాయ రైతులకు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కాసాలా గ్రామానికి చెందిన రైతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పరిధిలో 100 ఎకరాల వ్యవసాయ భూమి రింగ్‌రోడ్డులో పోతుందని, కానీ ప్రభుత్వం తమకు ఇచ్చిన నోటీసులలో 21.6 లక్షల మాత్రమే చెల్లిస్తుందని పేర్కొన్నారని, అది బహిరంగ మార్కెట్ వాల్యూకి సరిపోదని, ప్రస్తుతం మార్కెట్ వ్యాల్యూ ఒక కోటి 50 లక్షలు నడుస్తుందని కనీసం ఒక కోటి రూపాయలు అయినా ఇవ్వాలని వారు వినతిపత్రంలో కలెక్టర్‌కు కోరారు. నిర్మించబోయే రింకు రోడ్డులో రైతులను భాగస్వాములు చేయాలని హెచ్ఎండిఏ పరిధిలో భూమి కోల్పోతున్న రైతులకు 600 గజాల ఇంటి స్థలం కేటాయించాలని వారు కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని 21 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారిలో జైపాల్‌రెడ్డి, ఎం.వెంకటస్వామి, గణేష్, నవీన్, దేవేందర్, మహిళలలో ఎ. మమత, గీత, మంజుల, చందన తదితరున్నారు. వారికి రామాయంపేట తహశీల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో షాజుల్లోద్దీన్, ఎంఈఓ శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. రూ.28.45 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**టేక్మాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ. 28 కోట్ల 45 లక్షలతో చేపట్టే కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుతూ ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు నిధులను విడుదల చేశామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచిపోయిందని ఆయన చెప్పారు. మారుమూల గిరిజన తండాలను సైతం గుర్తించి వారికి రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు బీటీ రోడ్లను నిర్మింపచేసినట్లు ఆయన తెలిపారు. సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్‌ను తీర్చిదిద్ది విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని వివరించారు. మోడల్ స్కూల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. టేక్మాల్ మండలంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 20 కోట్ల వ్యయంతోనూ, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 8 కోట్ల 45 లక్షలు రూపాయల వ్యయంతో బిటి రహదారులకు శంకుస్థాపనలు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్‌టిఎఫ్‌డిఎఫ్ నిధులతో రూ. 5.19 కోట్ల వ్యయంతో ఎల్లుపల్లి తండా, మెరుగు వానికుంట తండా, యోగ్యతండా మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్‌వరకు శంకుస్థాపన నిర్వ హించారు. అనంతరం మోడల్ స్కూల్‌ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



అభివృధి పనులకు శంకుస్థాన చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**కస్తూర్బా పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ**
**ఎస్ఓ సమాధానాలపై ఆగ్రహం**

టేక్మాల్ కస్తూర్బా పాఠశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వసతి గృహంలో ఎన్ని డార్మెట్స్ ఉన్నాయి ? విద్యార్థులు ఎంత మంది ఉన్నారు ? ఒక డార్మెట్‌లో ఎంతమంది విద్యార్థులు పడుకుంటున్నారని మంత్రి ప్రశ్నించగా ఒక గదిలో 48 మంది విద్యార్థులను పడుకోబెడుతున్నట్లు చెప్పడంతో ఎస్ఓ బాలమణిపై అంతమంది విద్యార్థులను ఒకే గదిలో ఎలా పడుకోబెడతారని మంత్రి దామోదర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ కల్పించుకుని ఒక డార్మెట్‌లో 26 మంది విద్యార్థులను పడుకోబెట్టాలని కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి వివరాలను తీసుకుని సమాదానం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్అండ్‌బి ఈఈ సర్దార్‌సింగ్, పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డిఈ భాషా, వివిధ ప్రజాప్రతి నిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

**ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చేసిన మంత్రి**
**ఫీవర్ సర్వే పటిష్ఠంగా అమలు కావాలి**

**టేక్మాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వైద్య, ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమాత్యులు దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. సోమవారం ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, వివిధ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని, నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్ఠంగా అమలు కావాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించాలని. వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

## మాలలకు అన్యాయం చేస్తే ఊరుకోం

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మాలలకు ప్రభుత్వం అన్యాయం చేయాలని చూస్తూ చూస్తూ ఊరుకోబోమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హెచ్చరించారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యేలు, మంత్రుల క్యాంపుకార్యాలయాల ముట్టడి పిలుపు నేపధ్యంలో హుస్నాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిషోర్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకుని నచ్చజెప్పారు. అయితే వారి సమస్యలను వినతి పత్రంలో రాసి మంత్రి కార్యాలయ సిబ్బంది కళ్యాణ్‌కు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జివో నెంబర్ 99 రోస్టర్ విధానం ద్వార మాలలు, మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీనిని వెంటనే సవరణ చేసి రోస్టర్ విధానంలో 22 నుండి 16 పాయింట్లకు తగ్గించి చేసి మాలలకు రక్షణ కల్పించాలన్నారు. లేకుంటే మాలలకు విద్యా, ఉద్యోగ విషయాలలో జరిగే అన్యాయాన్ని గురించి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాలలు ఎంతో కృషి చేశారని, తమకు అన్యాయం చేయాలని చూస్తే తమ ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేసుకుందామనుకున్న తమ సంఘం నాయకులను అర్థ రాత్రి నుండే పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దండి లక్ష్మీ, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి జాల శ్రీనివాస్, ఆయా జిలాకలల అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీనివాస్, నాయకులు రాజు, మొండయ్య, రమేష్, గిరి ప్రసాద్,కొమురయ్య, సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ద్వంద్వవైఖరి

### గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):**
ప్రజలకు జీవనాధారమైన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వైపు కూలిపోయిందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే ప్రాజెక్టు నుండి హైదరాబాద్ నగరానికి తాగునీటినిఅందించేందుకు మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్లను తీసుకెళ్లడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును ఎంతో దూర దృష్టితో ఈ ప్రాంత రైతుల వరప్రదాయినిగా భావించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంనగర్, మెదక్, జిల్లాలతో పాటు నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట వరకు లక్షలాది ఎకరాల్లో నీరందగా రెండు పంటలు పండించుకునే అవకాశం రైతులకు కలిగిందన్నారు. తరతరాలుగా ఎన్నడూ కాలువలు ఎరుగని ఈ ప్రాంతంలో లెక్కలేనంత వరి ధాన్యం పండుతుందంటే దీనికి కారణం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని, అనేక మంది దేశ విదేశాల ప్రముఖులు, ప్రతినిధులు ఈ ప్రాజెక్టును ఎంతో గొప్పగా అభివర్ణించారన్నారు. ప్రాజెక్టులో అనేక కాంపొనెంట్లు ఉన్నాయని, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, వందలాది కిలోమీటర్ల టన్నెల్, వేలాది కిలోమీటర్ల కాలువలు, అనేక సబ్ స్టేషన్లు, పంప్‌హౌస్‌లు, బాహుబలి మోటార్ల సమాహారం కాళేశ్వరం ప్రాజెక్టు అని, వీటన్నింటికీ కలిపి 94వేల కోట్ల రూపాయల ఖర్చుతో అతి తక్కువ రికార్డు సమయంలో పూర్తిచేసి బీడు భూములకు గోదావరిజలాలు తెచ్చిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. కేవలం మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లతో ఉన్న బ్యారేజీలో రెండుమూడు పిల్లర్లు కుంగితే దానిని భూతద్దంలో పెట్టి విష ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు అదే ప్రాజెక్టులో అంతర్భాగమైన మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుండి హైదరాబాద్‌కు తాగునీటి కోసం నీళ్లను తీసుకెళ్లేందుకు శంకుస్థాపన చేయడం వారి ద్వంద్వవైఖరికి నిదర్శమన్నారు. లక్ష కోట్లు వృధా అయ్యాయని సిబిఐ దర్యాప్తు కోరిన రేవంత్‌రెడ్డి ఏ మొహం పెట్టుకొని మొన్న బస్వాపూర్ రిజర్వాయర్‌కు, ఇప్పుడు హైదరాబాద్ తాగునీటి పథకాలకు శంకుస్థాపన చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కెసిఆర్ దూర దృష్టితో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొనే గోదావరి జలాలను ఇటు తెలంగాణ ప్రజల దాహార్తిని, అటు రైతాంగానికి సాగు నీటితో పాటు పరిశ్రమల అవసరాలు తీర్చే విధంగా బహుళార్థ సాధకంగా కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందించి పూర్తి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ నీటి అవసరాలను తీర్చే కల్పతరువు కాళేశ్వరమేనని నిరూపితమైందని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, నాయకులు కొమురయ్య, మధుసూదన్ రెడ్డి, రామస్వామి, శివకుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

### ద్విచక్ర వాహనాల

## బహిరంగ వేలం పాట...

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 11న ఉదయం 11 గంటలకు రెండు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ప్రకటిం చారు. ఆసక్తి గలవారు వేలంపాటలో ధరావతు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా ఎన్నికల ఏర్పాట్లు

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా ఎన్నికల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జడ్పీటిసి, ఎంపిటిసిల సాధారణ ఎన్నికలు 2025 పురస్కరించుకొని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్లు, 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 26 మండలాలకు గానూ 230 ఎంపిటిసి స్థానాలలోని 3,21,766 పురుషులు,3,34,186 మంది మహిళా ఓటర్లు 6 ఇతరులు మొత్తం 6,55, 958 మంది ఓటర్లు ఉన్నారని అందుకుగానూ 1168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా మండల, జిల్లా పరిషత్‌ల ఎలక్టోరల్‌రోల్‌ను ఈనెల 6న సిద్ధం చేసి మండల జిల్లా స్థాయిలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈనెల 10న ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేస్తామన్నారు. 700 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలక్షన్ కమిషన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందిన వెంటనే పోలింగ్ బూత్, నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సాఫ్ట్, హార్డ్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జడ్పీ సీఈఓ రమేష్, డిపిఓ దేవకీదేవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్ (అత్తు) బిఆర్ఎస్ నాయకులు మోహన్‌లాల్, బిఎస్‌పి తిరుపతి, వైఎస్ఆర్ పార్టీ తడక జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ క్రిష్ణయ్య

## పేలిన గ్యాస్‌సిలిండర్.. ధ్వంసమైన ఇల్లు

**కౌడిపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** గ్యాస్ లీకై పేలిపోవడంతో ఆర్‌సిసి భవనం ధ్వంసంకాగా తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం ముట్రజ్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం...మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్ సోమవారం తల్లి మృతి చెంది నెల రోజులైనందున నెల మాసికం చేస్తున్నారు. పిండి వంటలు చేయడానికి ఉదయం 11 గంటలకు అదనంగా హెచ్‌పిగ్యాస్ సిలిండర్ కొని హాల్‌లో పెట్టినప్పటి నుండి గ్యాస్ లీక్ కావడంతో అనుమానం వచ్చి కుటుంబీకులు, బంధువులు అందరు బయటకు వెళ్లినట్లు తెలిపారు. వెళ్లి ఆరగంటకు పెద్ద బాంబు పేలిన శబ్దంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ క్రిష్ణయ్య, ఆర్ఐ శ్రీహరి ఘటన స్థలానికి చేరుకోని దర్యాప్తు చేసి నివేదికను పై అధికారులకు పంపించారు. ప్రభుత్వపరంగా నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని తహసీల్దార్ బాధితునికి ధైర్యం చెప్పారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**చిలిపిచెడ్, సెప్టెంబర్ 8 ప్రబాతవార్త :** మండలంలోని ఫైజాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తకుంట తండాలో షార్ట్‌సర్క్యూట్‌తో ఒక ఇల్లు దగ్ధమైంది. తండాకి చెందిన బానోత్ రమేష్ ఇంట్లో సోమవారం షార్ట్‌సర్క్యూట్ అయి ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న ఫ్రిజ్, టీవీ, బీరువాలో సామాన్లు, వస్తువులు, తినుబండరాలు, నాలుగు క్వింటాల బియ్యం, దుస్తులు, రూ. 13 వేల పూర్తిగా దగ్ధమయ్యాయి. తండావాసులు గమనించి నీటితో మంటలను ఆర్పారు. ఇల్లు దగ్ధం కావడంతో రమేష్ కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసులు, విద్యుత్ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించిన ఆర్ఐ సునీల్ చౌహాన్ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చూస్తామని తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపినవారికి జరిమానా

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కొన్ని రోజులుగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39 మందిని సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణచేసి రూ.39వేల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొల్చారం, సెప్టెంబరు 8(ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఎస్ఐ అహ్మద్ మొహియుద్దీన్ కథనం ప్రకారం... చిలప్‌చెడు మండలం బద్రియా తండాకు చెందిన మెగావత్ టిక్య(57) ఆదివారం రంగంపేట శివారులో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అతడిని 108 వాహనంల జోగిపేట ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుండి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డి ప్రభుత్వఆసుపత్రి డాక్టర్ల సలహా మేరకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం టిక్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు మెగావత్ సుభాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మోహియుద్దీన్ అన్నారు.

## మోడీ చిత్రపటానికి బిజెపి క్షీరాభిషేకం

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు నిత్యం వాడుకునే నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని తగ్గించడం పట్ల బిజెపి నాయకులు సోమవారం సిర్గాపూర్‌లోని రైతువేదికలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి బిజెపి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్‌శెరికర్, మండలాధ్యక్షులు శంకర్‌రావుపాటిల్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌పాటిల్, యువ అధ్యక్షులు యాదగిరిముదిరాజ్‌లు పాలలో అభిషేకం చేశారు.

## నష్టపరిహారాన్ని వెంటనే అందచేయాలి

**-పాడైన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే**



పాడైన పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీవర్షాలకు పాడైన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం మండలంలో తోర్నాల్‌లో రైతు జనార్ధన్‌రెడ్డితో కలిసి పాడైన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, మండల పరిధిలోని తోర్నాల్‌లో సింగూరు బ్యాంక్ వాటర్‌తో 4వందల ఎకరాల్లో పంటలు నీటిపాలై పాడయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, పండి, మాజీసర్పంచ్ శివలింగప్ప, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, దత్తరెడ్డిపాటిల్, కాశీనాథ్, గుండ్‌రెడ్డి, మిథిన్, డాక్టర్‌బాబు, రాహుల్, శ్రీపాల్‌రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఉషు మార్షల్ ఆర్ట్స్ క్రీడలో విద్యార్థుల ప్రతిభ



పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

**చిలిపిచెడ్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధక్రీడల్లో విద్యార్థులు రాణించడంతో మంచి భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశాలు మెరుగుగా ఉంటాయని ఎంపిడివో ప్రశాంత్, ఎస్ఐ నర్సింలు, ఎంఈవో విట్టల్, పరశురాంరెడ్డిలు అన్నారు. సోమవారం మండలకేంద్రమైన చిలిపిచెడ్‌లోగల రైతువేదికలో ఎస్‌జిఎఫ్ అండర్ 17 ఉషు క్రీడ ఉమ్మడి మెదక్ జిల్లా పోటీలు నిర్వహించారు. పోటీల్లో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను పి.డి.పూర్ణచందర్, ఊషు అసోసియేషన్ మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ పోచయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎపివో శ్యామ్ కుమార్, పి.డి. విజేత, గ్రాండ్‌మాస్టర్ వినోద్, సాజిద్, మాస్టర్లు లక్ష్మణ్, రాజుయాదవ్, సద్దాం, మహేష్‌గౌడ్, రాములు, మురళి, నవీన్, రాజు, షాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అవకాశాలపై అవగాహన




బాలికలచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**వట్‌పల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
అభివృద్ధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళాసాధికారతా కేంద్రం సమన్వయకర్త జి.పల్లవి అన్నారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, జిల్లా మహిళాసాధికారత ఆధ్వర్యంలో జరుగుతున్న పదిరోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా న్యాయపరమైన అవగాహన సదస్సు, మిషన్ పరివర్తన ప్రతిజ్ఞ, మొక్కల నాటే కార్యక్రమం పోతుల బొగుడ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ పోతుల బొగుడ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఎస్ఐ సుధాకర్, నర్సింలు, హెల్త్ సూపర్వైజర్, సూపర్వైజర్ సంగీత, ఉపాధ్యా యులు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ నగేష్**

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మెదక్ అదనపుకలెక్టర్ నగేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ సమస్యలపై ప్రజల నుండి 56దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు త్వరితగతిన సమస్యలు పరిష్కరించి ప్రజలకు ప్రజావాణిపై ఒక నమ్మకాన్ని ఏర్పరచాలని అదనపుకలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డుపై ధర్నా

**-ధర్నాకు మద్దతు పలికిన బిజెపి నాయకులు..**

**నర్సాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
పంటలను కాపాడుకోవడం కోసం రైతులు యూరియా కోసం నర్సాపూర్‌లోని రైతు వేదిక వద్ద క్యూలైన్‌లో బారులుతీరిన రైతులు. ఈ క్యూలైన్‌లో టోకెన్ల కోసం వేచివేచి విసుగుచెంది రైతులు ప్రభుత్వం సరిపడా యూరియా అందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేస్తూ రైతువేదిక వద్ద గల ప్రధానరోడ్డుపై బైఠాయించి ధర్నానిర్వహించారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి నాయకులు రైతులకు మద్దతు పలుకుతూ స్థానిక బిజెపి నాయకులు రైతులతోపాటు ధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హెచ్.వి.రమణారావు, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు గోద రాజేందర్, ఎరుకల యాదగిరి, జిల్లా కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షుడు నీరుడు చంద్రయ్య, ఓబిసి పట్టణ అధ్యక్షుడు నాగేష్‌గౌడ్, పట్టణకార్యదర్శి రాంరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఉచిత నేత్రశిబిరం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రామచంద్రాపురంలోని శ్రీగీతభూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుడ్‌విజన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేజ సాఫ్ట్వేర్ కంపెనీ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని సోమవారం భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, డాక్టర్లు రామ్‌సాయి, నేహాశర్మ, గుడ్‌విజన్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు దారం శ్రీనివాస్, వెంకటేష్, శ్రీధర్, మైనార్టీ నాయకులు అజీముద్దీన్, కృష్ణ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ లక్ష్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడిడ్డ

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
పేదల సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలపరిధిలోని బండ్రన్‌పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటికలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేనివారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలనే ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజకార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క పథకాన్ని అందిస్తున్నాం అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట మేరకు ఈసంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసిందని ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరో 1000 మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణదశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులులేని పేదలకు మహిళాసంఘాలనుంచి లక్షరూపాయల రుణం ఇస్తున్నట్టు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వారితోపాటు హౌసింగ్ సొసైటీ వంశీ, పండరిరెడ్డి, మాణిక్యం, మాజీ ఎంపిటిసి సంగయ్య, సర్దార్ నాయక్, వగ్గు హన్మంతు, అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లయ్య, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భెల్‌లో ఎల్లయ్య విగ్రహం ఏర్పాటుచేయాలి

**-సంస్మరణ సభలో కార్పొరేటర్ పుష్పనగేష్**



ఎల్లయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
భెల్ కార్మిక నేత, తెలంగాణ ఉద్యమ కారులు జి.ఎల్లయ్య మృతి కార్మిక లోకానికి తీరనిటోటని రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. సోమవారం కార్మిక యూనియన్ కార్యాలయంలో ఎల్లయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ పుష్పనగేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్, అధికార యూనియన్ అధ్యక్షులు కృష్ణంరాజు, ఆయా కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ఎల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఎల్లయ్య కార్మికుల సంక్షేమానికి చేసిన కృషి, కార్మికులు తమ హక్కులు (హెచ్ఆర్ఎఫ్ 25శాతం, గృహ సదుపాయం, ఓటిలు, ప్యానల్ హాస్పిటల్ సదుపాయం, జివిఎస్ఎస్ ఏర్పాటు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు తదితర) అందుకునేలా చేసిన సేవ ఎనలేనిదన్నారు. భెల్ యాజమాన్యం ఎల్లయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భెల్ యూనియన్ నాయకులు దామోదర్‌రెడ్డి, నర్సింగ్, సురేందర్, మహిపాల్‌రెడ్డి, కొండారెడ్డి, మహేష్, రాజ్‌కుమార్, జాషువా, సత్యనారాయణ, వినోద్, శ్రీరాములు, సతీష్ తదితరులు పాల్గొని ఎల్లయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు.

## ఉత్తమ ఉపాధ్యాయినిని అభినందించిన సురేస్‌నాయక్

**కంది, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో సన్మానం అందుకున్న కంది గ్రామంలోని లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు లీలావతిని సోమవారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు సురేష్‌నాయక్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల, కమ్రుద్దీన్, చంద్రమోహన్, కంది మాజీ వార్డు సభ్యులు రాజుగౌడ్, ఎరుకల నరసింహులు, మహేందర్ రాథోడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నేలపాలవుతున్న మిషన్ భగీరథ నీరు



నాగల్‌గిద్దలో వృథాగా నేలపాలవుతున్న మిషన్ భగీరథ నీరు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో మిషన్ భగీరథ నీరు నేలపాలవుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంకర్లు నిండి వృథాగా పారుతున్నా మిషన్ భగీరథ అధికారులు కాని, సిబ్బంది కాని పట్టించుకోక పోతుండడంతో తాగునీరంతా వృథా అవుతోంది. తాగు నీరు వృథా కాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

## జిల్లా అధికారి గోవింద్‌రావుపై చర్యలు తీసుకోండి

**-జిల్లా కలెక్టర్‌తో ఎస్ఎఫ్ఐ నాయకులు**




జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, టి.రాజేష్‌లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వికాస్ ఒకేషనల్ కళాశాలలకు పర్మిషన్ లేకున్నా నడుస్తున్నాయని, అనుమతి లేకుండా కొనసాగుతన్న వికాస్ ఒకేషనల్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అధికారి గోవిందరావుకు వివరించామని, అయినా అధికారి తనకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో పలు అనుమానాలు వ్యక్తంచేశారు. కలెక్టర్ స్పందించి అనుమతిలేని కళాశాలలపై చర్యలు తీసుకోవడంతోపాటు అధికారి గోవిందరావుపై కఠినచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్, జిల్లా నాయ కులు అఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను గోసపెడుతున్నది కాంగ్రెస్, బిజెపి

**-యూరియా దొరకక ఆగ్రహించిన రైతులు**



రోడ్డెక్కి ధర్నా చేస్తున్న రైతులు

**దుబ్బాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
వరి నాటేసి నెలలు గడుస్తున్నా యూరియా దొరకకపోవడంతో అక్బర్‌పేట భూంపల్లి మండలకేంద్రంలో మన గ్రోమోర్ ఎదుట ప్రధాన రహదారిపై రైతులు సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది. రైతులకు యూరియా అందించడంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, దేశంలో బిజెపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతులు ఆరోపించారు. యూరియా వస్తుందని తెలిసిన రైతులు మన గ్రోమోర్ కేంద్రాల వద్ద అర్థరాత్రి నుంచి యూరియా కోసం పడికాపులకు కాస్తున్న దుస్థితి మండల పరిధిలో నెలకొంది. ఒక ఎకరాకు రెండు బస్తాలు అవసరం ఉండగా రోజంతా లైన్లో నిలబడితే ఒక బస్తా మాత్రమే దొరకడంతో వరిలో యూరియా చల్లడం కొంతవరకు ఆలస్యం జరుగుతుందని, దీని ద్వారా దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని రైతులు తెలిపారు. అర్ధరాత్రి నుండి మన గ్రోమోర్ వద్ద రైతులు యూరియా కోసం బార్లుతీరారు. అయినప్పటికీ యూరియా దొరకపోవడంతో రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా నిర్వహించాగా రోడ్డుపైన వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు చొరవతీసుకుని రైతులకు సర్దిచెప్పడంతో రైతులు ధర్నా విరమించుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**వర్గల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న మజీద్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రమేష్‌ను సోమవారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాములుగౌడ్, రమేష్‌గౌడ్, నెంటూర్ గ్రామ నాయకుడు రాఘవరెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఝురాసంగం కెజిబివిలో తనిఖీలు

**-పరిసరాలను పరిశీలించిన అధికారులు**



కెజిబివి పాఠశాల పరిసరాలను ముక్కు మూసుకుని పరిశీలిస్తున్న అధికారులు

**ఝురాసంగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝురాసంగంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో విద్యార్థినులు వైరల్ ఫీవర్‌తో అవస్థలు పడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రావు, ఆర్ఐ పాఠశాల పరిసరాలను ముక్కున వేలేసుకుని పరిశీలించారంటే పాఠశాలలో నెలకొన్న అపరిశుభ్రతపై ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో (సంపు లీక్‌కావడం, మురుగునీరు నిల్చిపోవడం) విద్యార్థినులు నిత్యం పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అపరిశుభ్రత మూలంగా దోమలు, ఈగలు స్వైరవిహారంచేస్తూ విద్యార్థినులకు కుట్టడంతో వారు వైరల్ ఫీవర్‌కు గురయినట్లు తెలుస్తోంది. విద్యార్థినులు అనారోగ్యానికి గురైనా, ప్రత్యేక అధికారి పట్టించుకోకపోవడంతో పోషకులు, విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్ అనారోగ్యానికి గురైన విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని పిహెచ్‌సి డాక్టర్‌కు సూచించగా డాక్టర్ పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులకు వైద్య చికిత్సలు అందచేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చంద్రన్న డిమాండ్‌చేశారు.

## ప్రతి ఓటు అమూల్యమైనది

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా తదితర విషయాల పైన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సమావేశం నిర్వహించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 21జడ్పిటిసి, 190 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 1052 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఓటరుపేరు ఓటరుజాబితాలో కచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్‌కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. అభ్యంతరాలు పరిశీలించిన తర్వాత తుది ఓటరు, పోలింగ్‌కేంద్రాల జాబితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టంచేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సిఈఓ, ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాలమాదిగ నాయకులు అరెస్టు

**చిలిపిచెడ్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 99 జిఓను రద్దుచేయాలని ఈవిధానంలో మార్పులుతేవాలని పిలుపునివ్వడంతో సోమవారం చిలిపిచెడ్ మాలమహానాడు అధ్యక్షులు బేగంరి బాలరాజు, కార్యదర్శి గొలుసుగారి సత్యం, అనీల్, హరీశ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు.

## ఎన్నికలపై ఆల్ పార్టీ మీటింగ్

**దుబ్బాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో జుహేర్‌ఖాన్ అధ్యక్షతన సోమవారం జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నిపార్టీల నాయకులతోటి స్థానికసంస్థల ఎన్నికల గురించి చర్చించి నాయకుల అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతురి వెంకటస్వామిగౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎంపిఓ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, వివిధపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏడుపాయల టెండర్లు ఖరారు...

**పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఏడుపాయల వనదుర్గాభవానీమాత ఆలయపరిసరాలలో ఏర్పాటుచేసిన దుకాణసముదాయ టెండర్లు సోమవారం ఖరారు అయినట్లు ఆలయ అధికారులు స్పష్టంచేశారు. ఆలయ ఆధ్వర్యంలో 9దుకాణ సముదాయాలు నిర్మించగా ఒక్క లక్షరూపాయలు డిపాజిట్ చెల్లించి నెలకు ఒక్కోదుకాణం కోసం సీల్డ్ టెండర్లు నిర్వహించగా, మొదటిదుకాణం కోసం మాయ శంకర్ (మెదక్) 10వేల5వందలు, రెండవషాపు మానస (మెదక్)10వేల4వందలు, మూడవషాపు రాజు(శేరుపల్లి) 10వేల3వందలు, నాలుగోషాపు ఆంజనేయులు(రంగంపేట)10వేల200వందలు, ఐదోషాపు లలిత (నిజామాబాద్) 10వేల3వందలు, ఆరోషాపు లక్ష్మణ్ (పాపన్నపేట) 10వేల2వందలు, ఏడోవషాపు అశోక్(రంగంపేట) 10వేల2వందలు, ఎనిమిదోషాపు కృష్ణ (పొడ్చెన్‌పల్లి) 10వేల2వందలు, తొమ్మిదోషాపు జ్ఞానోభ(పొడ్చెన్‌పల్లి) 10వేల100రూపాయలకు సీల్ టెండర్ల ద్వారా దుకాణసముదాయాలు దక్కించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**దుర్గమ్మ దర్శనం ప్రారంభం...**
చంద్రగ్రహణం అనంతరం సోమవారం వనదుర్గాభవానీమాత దర్శనం ప్రారంభించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. గ్రహణం మూలంగా ఆదివారం ఆలయం మూసివేసిన సంగతి పాఠకులకు విదితమే. కాగా సోమవారం ఆలయ పూజారులు సంప్రోక్షణతోపాటు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం భక్తులకు కల్పించారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పేదలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి

**జోగిపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని డబుల్ బెడ్‌రూమ్‌లో ఉంటున్న పేదలకు మీరు ఇళ్లలో ఉండటంలేదు అని నోటీసు ఇవ్వడం సరికాదు అని సిపిఎం అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జోగుపేట ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడారు. ఐదుసంవత్సరాల క్రితం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని దాదాపు 200మంది పేదకుటుంబాలకు నాటినుంచి నేటివరకు ఆ ఇళ్లలోనే నివసిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. కానీ అధికారులు మీరు ఇళ్లలో నివసించటంలేదు, కిరాయికి ఇస్తున్నారు అని అధికారం నోటీసు ఇవ్వడంతో ఆ ఇళ్లలోనివారు తీవ్ర ఆందోళనకు గురైనారు. ఇందులో నివసించే ప్రజలు పేదప్రజలు, కూలీపనులు చేసుకుంటూ, కూరగాయలు అమ్ముకుంటూ, ఇతర చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వారు బయటకువెళ్లిన సందర్భంలో అధికారులు వెళ్లి మీ ఇళ్లకు తాళాలు ఉన్నాయి. మీరు ఉండటం లేదు అనిచెప్పి నోటీసు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. తక్షణమే పేదలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని, లేనిచో పేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం వేగవంతం చేయాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్లనిర్మాణపనులు వేగవంతంచేయాలని ఎంపిడివో దామోదర్ సూచించారు. సోమవారం మండలపరిధి కామారంతండాలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. అనంతరం చిన్నశంకరంపేట పంచాయతీపరిధి కుర్మపల్లిలో పంచాయతీ ఈవో ప్రదీప్‌తోకలిసి గ్రామంలో పర్యటించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఇంటిపరిసరాల్లో నీరు నిలువలేకుండా చూసుకోవాలన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**కొండాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
తహసీల్దార్‌కి ఇంటినిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని సోమవారం తహసీల్దార్ ఆఫీస్‌ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అశోక్‌కు వినతిపత్రం ఇవ్వడంతో తహసీల్దార్ స్పందించి నేడు గంగారంలో ఇళ్లస్థలాలపరిశీలన చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం మాట్లాడుతూ ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చిన వారందరికీ నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చేవరకు పేదప్రజలకు అండగా సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కె.రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, గ్రామస్థాయి నాయకులు ఆంజనేయులు, బ్రహ్మం, నర్సింలు, గ్రామస్థులు ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలతో నేర నియంత్రణ సాధ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
సిసి కెమెరాల ఏర్పాటుతో నేరనియంత్రణ సాధ్యం అని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. సోమవారం మండలపరిధి చందంపేటలోని జడ్పి ఉన్నతపాఠశాలలో మాజీసర్పంచి శ్రీలతస్వామిరాజ్‌లు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటువల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు చాలా ఉపయోగకరమని అన్నారు. నేరాలకు పాల్పడేవారిని గుర్తించి నేరస్థులకు శిక్షపడేలా చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## నబీసాబ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన నబీసాబ్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం నబీసాబ్ ఇంటికిచేరుకుని ఆరోగ్యంపై అడిగితెలుసుకున్నారు. గ్రామానికి చెందిన చాకలి విఠల్ ఇటీవల మృతిచెందినట్లు తెలుసుని విఠల్ నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మండల బిఆర్ఎస్ అధ్యఓఉలు విఠల్‌రావుపాటిల్, పండరి, గుండప్ప, సమీ, మహమ్మద్, సంగన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికధరలకు యూరియా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**సదాశివపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
యూరియా అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం మంజీరా రైతుసమాఖ్య నాయకులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ మంజీరా రైతుసమాఖ్య తరపున సమాఖ్య అధ్యక్షులు పృథ్వీ రాజ్ యూరియా ఎరువు సమస్య గురించి, దుకాణదారులు ధరను రెట్టింపుచేసి బస్తా రూ.300-350 వరకు విక్రయం జరుపుతున్నారు. 20-20ని జతచేసి అమ్ముతున్నారు. ఈపరిస్థితిని పర్యవేక్షించి రైతులకు దుకాణందారులు స్టాక్‌బోర్డుపై నోస్టాక్ అనిపెట్టి రైతులకు ఇబ్బందులు కలిగేటట్లు చేస్తున్నారు. ఈపరిస్థితిని బట్టి అధికారులు, దుకాణందారులు కలిసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారులు దుకాణాలు తనిఖీచేసి రైతులకి న్యాయంచేయాలనీ సదాశివపేట తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఖమ్మంపల్లి కంకోల్ ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటుచేయండి




డిపిఓకు వినతిపత్రం అందజేస్తున్న ఖమ్మంపల్లి గ్రామస్థులు

**మునిపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఖమ్మంపల్లి గ్రామంలోని కెసిఆర్ కాలనీ నుండి నాయికోటివారిగట్టు వరకు ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేయాలని గ్రామ మాజీ వార్డ్‌సభ్యులు బుర్ర సురేష్, బుర్ర శ్రావణ్ సోమవారం డిపివోకు వినతిపత్రం అందజేశారు. వర్షంపడితే చాలు రోడ్డుమొత్తం బురదతో పేరుకుపోయి మనుషులు నడవటానికి రాకుండా ఘోరంగా అవుతుందన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీర్ల పండుగకు కాసువాగుల దర్గాకు వెళ్ళడానికి, ఏరువాక పండుగకు సంగమేశ్వర టెంపుల్‌కు వెళ్ళడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. గురువారం కంకోల్ సంతకు వెళ్ళడానికి మండలంలోని పలుగ్రామాలరైతులు పశువులనుతీసుకుని వెళ్ళడానికి తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. రోజూ చెత్తట్రాక్టర్ డంపింగ్‌యార్డ్ వెళ్ళడానికి, గ్రామానికి సంబంధించిన సగానికిపైగా రైతుల భూములు పశువులు మేయడానికి ఈ రోడ్డు ద్వారానే వెళ్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఉపయోగకరమైన ఈ రోడ్డును మంజూరు చేయించాలని వారు కోరారు. వారి వెంట కలాలి నవీన్‌గౌడ్, జుట్టు విష్ణు తదితరులు వున్నారు.

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

**-69వ ఎస్‌జిఎఫ్ ఆటలను ప్రారంభించిన సిఐ**

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమ శిక్షణతో క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడుకోవాలని సిఐ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెరేషన్ బాలికల ఆటలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉన్నారు.

## చౌటకూరులో ప్రజావాణి




చౌటకూరు ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

**చౌటకూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొని ప్రజలు అందచేసిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ అనుదీప్ మండల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, విద్యుత్ ఎఈ సాయిరాఘవ, ఎంఈఓ, ఎఓ, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల నాయకులతో ఎంపిడిఓ సమావేశం




రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ శంకర్

**చౌటకూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం ఆయారాజకీయపార్టీల నాయకులతో ఎంపిడిఓ ముసాయిదా ఓటర్‌జాబితా, పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఎంపిడిఓ శంకర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్‌జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సూచించాలని, అభ్యంతరాలు లేకుంటే ఓటర్ లిస్టును ఫైనల్‌చేస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నాయకులకు సూచించారు.

## కెజిబివిలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న వాచ్‌మెన్, అటెండర్, వంట మనిషి పోస్టులు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ సంతోషికుమారి పేర్కొన్నారు. వాచ్‌మెన్, అటెండర్ పోస్టులకు 10వ తరగతి పాసైన 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయసు గల మహిళలు, వంటమనిషి పోస్టుకు వంట అనుభవం ఉంటే సరిపోతుందన్నారు. ఆసక్తి, అర్హులైన మహిళలు ఉద్యోగాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సంతోషికుమారి వివరించారు.

# రోడ్డెక్కిన డిగ్రీ విద్యార్థులు

**-పట్టణంలో మూడు కళాశాలల విద్యార్థుల భారీర్యాలీ**




ఆర్‌పిఎఫ్ స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని ర్యాలీనిర్వహిస్తున్న ప్రయివేట్ డిగ్రీకళాశాల విద్యార్థులు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలల (ఆచార్య, వశిష్ట, జాగృతి డిగ్రీ కళాశాలలు) విద్యార్థులు (15వందలమంది విద్యార్థులు) ఆర్‌టిఎఫ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కి భారీర్యాలీ నిర్వహించారు. కళాశాలల విద్యార్థులతో పాటు ఆయా కళాశాలల నుంచి ప్రిన్సిపాల్‌లు, బాధ్యులు డాక్టర్ చింతల హరికుమార్, సిద్దారెడ్డి, ఉదయ్, భానులు పాల్గొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపై విద్యార్థులు నినాదాలుచేస్తూ భారీర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ ప్రయివేటు డిగ్రీ కళాశాలల అధ్యక్షులు సిద్దారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 4సంవత్సరాల నుంచి చెల్లించాల్సి న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థులు తమ విద్యను మధ్యలోనే ఆపేలా చేస్తున్నాయని, ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను అందుకుంటున్న కళాశాలల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకుంటే ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు భిక్షాటన చేసుకునే పరిస్థితి దాపురించేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మిషన్ భగీరథ నీటి కష్టాలు తీర్చండి

**-మిషన్ భగీరథ అధికారులతో బిఆర్ఎస్ నాయకులు**



మిషన్‌భగీరథ డిఈకి వినతిపత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాక ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. సోమవారం బిఆర్ఎస్ యువ నాయకులు మిషన్ భగీరథ డిఈ, ఎఈలకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు తాగునీటి కొరకు బిందెలు పట్టుకుని బోరింగ్‌ల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన దయనీయ స్థితి దాపురించిందని, అధికారులకు వివరించగా, స్పందించిన అధికారులు నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీచేసినట్లు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## రియోమ్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు, వ్యర్థజలాలతో చేపలు మృతిచెందిన దృశ్యం

**మునిపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలంలోని, హైద్లాపూర్ చిన్నచెల్మెడ శివారులోగల రియోమ్ పరిశ్రమ వ్యర్థజలాలను వదులుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని, ఆ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పరిశ్రమ సమీపంలోని వాగు గ్రామశివారుపరిధిలోనుండి మంజీరానదిలో కలుస్తుంది. ఈ వాగులోకి రియోమ్ కంపెనీ యజమాన్యం కలుషిత నీరు వదలడంతో, రైతులకు, పశువులకు, తాగునీరుకు పనికిరాకుండా పోతుందన్నారు. దీనితో వాగులో చేపలు మరణించడం జరిగిందని వాపోయారు. మంచినీరు మొత్తం కలుషితం అవుతున్నాయన్నారు. త్రాగునీటికి ఉపయోగపడే సింగూరు ప్రాజెక్టు నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఈపరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మునిపల్లి మండల ప్రజావాణిలో డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో, సిపిఎం పార్టీ నాయకులు రమేష్‌గౌడ్, హైద్లాపూర్ గ్రామ నాయకులు, విఠల్, బక్కన్న, విజయ్, నగేష్, ఆనందం, సిద్ధులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర కోసం రోడ్డుకు మరమ్మతులు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలో హజ్రత్ షేక్ శహబుద్దీన్ తుర్కీ దర్గా 675వ జాతర ఉత్సవాలకు ఆయా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానుండటంతో శేఖాపూర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా మరమ్మతు దశలో ఉండటంతో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌ల సూచనల మేరకు ఆర్‌అండ్‌డి అధికారులు రోడ్డుకు మరమ్మతు పనులకు శ్రీకారంచుట్టారు. ఆయాప్రాంతాలనుంచి ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల ప్రయాణానికి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ఎంపి, మాజీ మంత్రి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే



మాజీ మంత్రి హరీష్‌రావును సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రిని సన్మానించిన వారిలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండప్ప, బిఆర్ఎస్ జహీరాబాద్, ఝరాసంగం మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సిములు, నాయకులు షేక్ ఫరీద్ సొసైటీ ఛైర్మన్ ప్రవంతి అరవింద్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు మొమియుద్దీన్ ఉన్నారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో



యూరియా కోసం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టిన రైతులు

**కొండపాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
యూరియా కోసం రైతులు రాజీవ్ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో చేపట్టిన సంఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. యూరియా కావాలంటూ రైతులు రైతువేదిక వద్ద క్యూలైన్‌లో నిలబడి చిట్టీలు రాయించుకొని గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాపు వద్ద యూరియా సంచులను తీసుకోవాల్సి ఉంది. కాని రైతులకు సరిపడ యూరియా రాకపోవడంతోపాటు రైతులు వచ్చిన సమయానికి ఫర్టిలైజర్ షాపుల యాజమానులు యూరియా ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన రైతులు రాజీవ్‌రహదారిపై కొంతసేపు రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ కోరి కోరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే, ప్రభుత్వం రైతులకు సరైన సమయంలో యూరియాను అందివ్వక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మరొక వారం రోజులైతే యూరియాతో రైతులకు అవసరమే ఉండదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందరికీ సరిపోయే విధంగా యూరియాను సరఫరా చేయాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం మీద, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం మీద చెప్పుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, తొగుట సిఐ లతీఫ్ రైతుల వద్దకు చేరుకొని వారిని నచ్చజెప్ప రాస్తారోకోను విరమింపజేశారు.

## నల్లవాగు ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి పంటల సాగుకు సోమవారం కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని సరఫరా చేశారు. కుడి కాలువ ద్వారా 90 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 20 క్యూసెక్కుల నీరు సరఫరా చేస్తున్నట్లు ప్రాజెక్టు ఎఈ శ్రీవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1493 ఫీట్లు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1493.25 ఫీట్లు నీటి నిల్వ ఉందని అధికారి వరించారు. అలుగు ద్వారా 532 క్యూసెక్కులు ఔట్‌ఫ్లో కొనసాగుతోందని శ్రీవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

# శక్తినగర్ కాలనీకి రోడ్డు నిర్మించాలి

**సదాశివపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని శక్తినగర్ కాలనీకి రోడ్డు నిర్మించాలని సోమవారం కాలనీవాసులు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్రప్రభుత్వం మున్సిపాలిటీలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధి కుంటుపడుతుందని సదాశివపేట పట్టణ శక్తినగర్ కాలనీవాసులు పేర్కొన్నారు. గడిచిన 13 ఏళ్లుగా పాలకులకు అధికారులు బస్తీలో రోడ్ల ఏర్పాటు చేయాలని, అనేక వినతులను సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశామని కాలనీవాసులు పేర్కొన్నారు. సోమవారం శక్తినగర్ కాలనీవాసులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో బెటర్‌మెంట్ చార్జీలు ఇళ్ల నిర్మాణంలో అన్నిరకాల ట్యాక్స్ కట్టినా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం చెందుతున్నారన్నారు. 13 ఏళ్లుగా రోడ్లు లేక నిత్యం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. కాలనీలో పాఠశాలకు విద్యార్థులు, దేవాలయానికి భక్తులు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. రోడ్డు పనులు చేపట్టాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, పనులుచేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని ప్రజావాణిలో కాలనీవాసులు జిల్లా కలెక్టరుకు వినతిచేశారు.



ప్రజావాణిలో వినతిపత్రం ఇస్తున్న శక్తినగర్ కాలనీవాసులు

## రాజకీయ నాయకులతో ఎంపిడిఓ సమావేశం



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ కేంద్రాల జాబితాపై ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓ మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మండలంలో 51 పోలింగ్‌కేంద్రాలు ఉండగా 24990మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపిడిఓ సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్‌లిస్టులో అభ్యంతరాలు లేకుంటే ఓటర్‌జాబితాను ఫైనల్‌చేస్తామని వివరించారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్ మాట్లాడుతూ చీమల్‌పాడ్ ఎంపిటిసి పరిధిలోని సంగం పంచాయతీని చీమల్‌పాడ్‌లోనే యథావిధిగా చేర్చాలని ఎంపిడిఓకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ బ్రహ్మంచారి, బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌రావుపాటిల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌పాటిల్, యువజన అధ్యక్షులు యాదగిరిముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**అల్లాదుర్గం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న 14మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా (సి.రవికుమార్, రాజేశ్వరావు, రఘురాములు, విద్యాసాగర్, సుదర్శన్, దీన, హనుమయ్య, బాలకృష్ణయ్య, మేరీ జోన్స్, ఉమాదేవి, అమృత, రాజకుమార్, శ్రీనివాస్, బి.ఈశ్వరయ్య) ఎంపికైనవారిని సోమవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండలవిద్యాధికారి ధనుంజయ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు అందచేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సన్మానించి అభినందించామన్నారు. సమాజంలో పెరిగిపోతున్న మత్తుపదార్థాల వినియోగం, సైబర్‌నేరాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటల సాగు వివరాల నమోదు



పంటల వివరాలను నమోదు చేసుకుంటున్న ఎఈఓ సమంత

**సిర్గాపూర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకుంటున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సోమవారం కడపల్ క్లస్టర్ ఎఈఓ సమంత సూచించారు. గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న పంటల వివరాలను సోమవారం మండలపరిధిలోని గోసాయిపల్లిలో సమంత రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయి పంటలవివరాలను నమోదుచేసుకున్నారు. క్లస్టర్ పరిధిలోని రైతులు విధిగా తాము సాగుచేసుకుంటున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన సిఐ

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
పిఆర్‌టియు జహీరాబాద్ అర్బన్, రూరల్ మొగుడంపల్లి మండలాల ఆధ్వర్యంలో సోమవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ శివలింగం, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల ఎంఈఓలు మాణయ్య, జాఫర్ అలీలు హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రదీప్‌కుమార్ (అల్గోల్ పిఎస్ హెచ్‌ఎం), శ్యామల (జహీరాబాద్ జడ్పీహెచ్‌ఎస్), మీరా రాథోడ్ (ఎంపియుపిఎస్ నంబర్-3), రాణి (అహ్మద్ నగర్ పిఎస్ హెచ్‌ఎం), శ్రీనివాస్ (చిగార్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్)లను అధికారులు ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసీరామ్ రాథోడ్ జహీరాబాద్ అర్బన్ అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తుకారామ్ చౌహాన్, జహీరాబాద్ రూరల్ అధ్యక్షులు బాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆనంద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు హీరాలాల్, సతీష్, రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్, పిఆర్‌టియు నాయకులు సంగయ్య, మోహన్, హన్మంత్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు రాక కష్టాలపాలవుతున్న ప్రజలు

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కెవిపిఎస్ నాయకులు**



ప్రజావాణిలో దరఖాస్తు అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని రెవిన్యూ కార్యాలయం వద్ద విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ తీగలు తెగిపోవడంతో దళితవాడలో విద్యుత్ సరఫరా కాక కాలనీవాసులు కష్టాలు పడుతున్నారని కెవిపిఎస్ నాయకులు సోమవారం నాగల్‌గిద్దలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేశారు. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి మాట్లాడుతూ మండలంలోని పలుగ్రామాల్లో విద్యుత్ పరమైన సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిష్కరించడంలో ఆశాఖ అధికారులు విఫలమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు గణపతి సూచించారు. కార్యక్రమంలో శంకర్, నవీన్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న 22మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపుతూ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్ ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ ప్రభులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీమంత్రికి వినాయక లడ్డూ ప్రసాదం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
వినాయకచవితిని పురస్కరించుకుని నవరాత్రులు పూజలందుకున్న వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూప్రసాదాన్ని రామచంద్రాపురం పట్టణానికి చెందిన టిఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణకాంత్ సోమావారం మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు అందచేశారు. హైదరాబాద్‌లోని మాజీమంత్రి నివాసంలో హరీష్‌రావును కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలుసుకుని లడ్డూ ప్రసాదాన్ని ఆయన అందచేశారు.